రామాయంపేట: కుటుంబసభ్యులతో కలిసి ఓటేసిన పద్మాదేవేందర్‌రెడ్డి

శివ్వంపేట: గోమారంలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే సునీతారెడ్డి


ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు

పోలింగ్.. 73.63%

గోమారంలో ఓటేసిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- 6 గంటల వరకు సంగారెడ్డి మినహా మెదక్ ఎంపీ నియోజకవర్గంలో 73.63 శాతం పోలింగ్
- మెదక్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్
- పలు చోట్ల ఈవీఎంల మొరాయింపు
- దివ్యాంగులు, వృద్ధులకు సహాయం
- ఓటేసిన ప్రముఖులు, యువతీ యువకులు
- పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్: కలెక్టర్ రాహుల్‌రాజ్

జిల్లా కేంద్రంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత

వాతావరణంలో జరిగాయి. పలు పోలింగ్ బూతుల్లో ఓటర్లు బారులుదీరారు. పోలింగ్ స్టేషన్లలో వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. కొన్ని కేంద్రాల్లో చల్లటి నీటితోపాటు మజ్జిగ అందజేశారు. వైద్యరోగ్య శాఖ ఆధ్వర్యంలో మందులు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశవర్కర్లను అందుబాటులో ఉంచారు. పలు పోలింగ్ కేంద్రాల్లో పలువురు యువతీ యువకులు తొలిసారి ఓటు హక్కును ఆనందోత్సవాలతో వినియోగించుకున్నారు. జాతీయ అర్చరీ క్రీడాకారిణి అనన్య పట్టణంలోని 160 పోలింగ్ కేంద్రంలో సోమవారం తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మెదక్, మే 13 (నమస్తే తెలంగాణ): మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో పోలింగ్ సజావుగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సాయంత్రం 6 గంటలలోపు పోలింగ్ స్టేషన్లలో క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను నర్సాపూర్ బీవీఆర్ఐటీ కాలేజీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌కు తరలించి, అక్కడి స్ట్రాంగ్ రూములో భద్రపర్చనున్నామన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పరిశీలించారు. ఎన్నికలు నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ అభినందించారు.

నర్సాపూర్‌లో 81.15 పోలింగ్ శాతం

నర్సాపూర్, మే 13: నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం సాయంత్రం ఆరు గంటల వరకు 81.15 శాతం ఓట్లు నమోదయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉదయం నుంచి ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటింగ్ సరళిని పరిశీలించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

నర్సాపూర్: ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

నర్సాపూర్‌లోని పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయనతో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, నాయకులు సింగాయిపల్లి గోపి, సత్యంగౌడ్, బాల్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్ ఉన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఐజీ రంగనాథ్ పరిశీలించారు. ఆయనతో అడిషనల్ ఎస్పీ మహేందర్, సీఐ జాన్‌రెడ్డి ఉన్నారు. చేగుంట మండలంలో 80.80 శాతం పోలింగ్ నమోదైంది. చేగుంట, నార్సింగి మండలాల్లో పోలింగ్ సరళిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్ పరిశీలించారు.

శివ్వంపేట: దొంతిలో ఓటు వేసేందుకు క్యూలో ప్రజలు

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఐజీ, ఎస్పీ

మెదక్ అర్బన్, మే 13: మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో పోలింగ్ సరళిని మల్టీ జోన్-1 ఐజీ రంగనాథ్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బందోబస్తు గురించి సూచనలు చేశారు. వారి వెంట మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ ఉన్నారు. ఎన్నికల సందర్భంగా మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం, వెల్దుర్తిలో పోలింగ్ కేంద్రం, తూప్రాన్‌లోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎస్పీ బాలస్వామి సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద సిబ్బందికి సూచనలు చేశారు. తూప్రాన్‌లోని బాలుర, బాలికల జడ్పీహెచ్ పాఠశాలలను ఎస్పీ బాలస్వామి సందర్శించారు.

మనోహరాబాద్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, కుటుంబ సభ్యులు

చేగుంటలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మెదక్ మున్సిపల్‌లోని ఆవుసులపల్లిలో బారులుదీసిన ఓటర్లు

మెదక్‌లో ఓటేయడానికి క్యూలో కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్: ఓటర్లతో మాట్లాడుతున్న ఐజీ రంగనాథ్, ఏఎస్పీ మహేందర్

చిన్నశంకరంపేటలో ఓటేసేందుకు వీల్‌చైర్‌పై వెళ్తున్న వృద్ధురాలు

మెదక్ అర్బనలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ బాలస్వామి

శివ్వంపేట పోలింగ్ సెంటర్లో ఓటర్లకు అంబలి ఇస్తున్న సిబ్బంది


రామాయంపేట: పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

ఎమ్మెల్యే రోహిత్ దంపతులు

కలెక్టర్ రాహుల్‌రాజ్ దంపతులు

జిల్లా కేంద్ర దవాఖాన సూపరింటెండెంట్ చంద్రశేఖర్

ఒకే కుటుంబానికి చెందిన మొదటిసారి ఓటేసిన సుచరిత, శృతిచందన, విజేత

జాతీయ అర్చరీ క్రీడాకారిణి అనన్య

నిజాంపేట: కల్వకుంటలో ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు

చేగుంట: మక్కరాజిపేటలో ఓటు వేసేందుకు క్యూలో మహిళలు

తూప్రాన్: పడాలపల్లిలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న తూప్రాన్ మున్సిపల్ తొలి చైర్మన్ రాఘవేందర్ గౌడ్

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు మృతి

సాయి (ఫైల్)

చిన్నశంకరంపేట, మే 13: చికిత్స పొందు తూ పరిస్థితి విషమించడంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చం దంపేటలో సోమవారం జరిగింది. ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాయి(35) రెండు రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు సాయిని హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సాయి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చేగుంట: పోతాన్‌పల్లి మోడల్ పోలింగ్ వద్ద ఫొటో దిగితున్న మహిళలు

మెదక్ మున్సిపాలిటీ: సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటో దిగుతున్న యువతి

చిన్నశంకరంపేటలో ఓటు వేసేందుకు వెళ్తున్న దివ్యాంగుడు

వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్/శివ్వంపేట, మే 13: మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమైందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో జిల్లాలో ముమ్మర ప్రచారం చేశామని, వెంకట్రామిరెడ్డి సేవలకు ఆకర్షితులై ప్రజల నుంచి స్పందన వచ్చిందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందని, వెంకట్రామిరెడ్డికి పట్టం కడుతున్నారన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడ్డారని. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్‌కు ఓటేసిన ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. ఆమె వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, యువ నాయకుడు సంతోష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, నాయకులు సత్యంగౌడ్, బాల్‌రెడ్డి, జగదీశ్, సూరారం నర్సింహులు ఉన్నారు.

మెదక్ ప్రజలంతా బీఆర్ఎస్ వైపే

- మెదక్ అభివృద్ధికి బీఆర్ఎస్ నిరంతరం కృషి
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట/ రామాయంపేట రూరల్/నిజాంపేట, మే 13: ప్రజా సంక్షేమం కోరుకునే బీఆర్ఎస్ వైపే ప్రజలంతా ఉన్నారని, మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం ఖాయమైందని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తన స్వగ్రామం కోనాపూర్‌లో కుటుంబ సమేతంగా ఓటు వేశారు. నిజాంపేట, తిప్పనగుల్ల, కల్వకుంట, వెంకటాపూర్(కె)తోనాటు పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మెదక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఆమెతో మెదక్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, ఎంపీపీ నార్సింపేట భిక్షపతి, మాజీ సర్పంచ్‌లు దోమ చంద్రకళ, కడారి బీరయ్య, సంజీవరెడ్డి, కుటుంబ సభ్యులు కుమారుడు పునీత్‌రెడ్డి, కోడలు దీపికారెడ్డి, నర్సింలు, హరికిషన్, అశోక్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఇమ్మానియల్, వైస్ ఎంపీపీ అందె ఇందిర, పీఏసీఎస్ చైర్మన్ కొండల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, నాయకులు రాజు, రాము, లక్ష్మణ్, వెంకట్‌గౌడ్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, మే 13: మండలంలోని రామోజిపల్లి గ్రామంలో పిడుగు పాటుతో మృతి చెందిన తాతా మనుమడి కుటుంబాలకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. కుటుంబీకుల ధైర్యం చెప్పి, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ జంగం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి


మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, మే 13: మండలంలోని రామోజిపల్లి గ్రామంలో పిడుగు పాటుకు గురైన మృతుల కుటుంబాలను ఆదుకుంటామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పిడుగు పాటుకు గురై మృతి చెందిన తాతా మనుమడి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఈ వివరాలను కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులు, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. రైతుబీమాతోపాటు సహకారాన్ని బాధిత కుటుంబీకులకు అందజేసేలా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట రాయిని మధు, నారాగౌడ్, కవితా రమేశ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పిల్లలు గుర్తుకొస్తున్నారని ఆత్మహత్య

భర్త, ముగ్గురు పిల్లలను వదిలేసి ప్రియుడితో పెండ్లి

మృతురాలు ఉర్మిల

మనోహరాబాద్, మే 13: భర్త, పిల్లలను వదిలి ప్రియుడితో సహజీవనం కొనసాగిస్తున్న ప్రియురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఎస్సై కరుణాకర్‌రెడ్డి కథనం వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఊర్మిల ఊకే (30)కు భర్త, ముగ్గురు సంతానం ఉన్నారు. అదే రాష్ట్రానికి చెందిన జైన్‌లాల్ వర్కడేకు భార్య, కొడుకు, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఊర్మిల ఊకే, జైన్‌లాల్‌కు పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. దీంతో ఊర్మిల తన భర్త, ముగ్గురు పిల్లలను, జైన్‌లాల్ తన భార్య, నలుగురు పిల్లలను వదిలి పెట్టి ప్రేమ వివాహం చేసుకున్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ కు వలస వచ్చారు. స్థానికంగా ఉన్న ఓ పరిశ్రమలో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఊర్మిల తరుచూ తన పిల్లలను తలుచుకుంటూ బాధపడుతుండేది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915.
NT-5278

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.